ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 03-12-2025 పేజీలు : 8

అమ్మవార్ల గద్దెల వద్ద రాతి నిర్మాణాలలో

## ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

6



# లెక్క దాటితే వేటే..





వరంగల్, డిసెంబరు 2 : పల్లె పోరు లో అధిక వ్యయానికి అడ్డుకట్ట వేయడానికి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు వ్యయ పరి మితిని విధించడంతో పాటు గ్రామాల్లో ప్రత్యేక యం త్రాంగంతో నిఘా ఏర్పాటు చేసింది. రోజురోజుకూ పెరుగుతున్న ఎన్నికల వ్యయాన్ని నియంత్రించడానికి ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరిస్తోంది. అభ్యర్థు లు ఎంత ఖర్చు చేయా లనే విషయంలో నూ స్పష్టమైన పరిమితులు విధించింది. అయితే ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలకు ప్రస్తుతం గ్రా మాల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులకు ఏ మాత్రం పొంతన ఉండడం లేదన్న ఆరోపణ లు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ (ఈసీ) పరిమితికి మించి అభ్యర్థు లు పది నుంచి ఇరవై రెట్లు ఎక్కువ వెచ్చిస్తున్నారు. ధన ప్ర వాహ కట్టడికి కలెక్టర్ సత్యప్రసాద్ నేతృత్వంలోని యంత్రాంగం ప్రత్యే క నిఘా పెడుతోంది. ఎన్నికల ఖర్చుకు సంబంధించిన నిబంధ నలు నవంబరు 27వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే జిల్లాలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు పకడ్బందీగా వాహనాల తనిఖీ చేస్తున్నారు. పోటీ చేసే ప్రతి అభ్యర్థి నామినషన్ల నుంచి ఎన్ని కలయ్యే వరకు ప్రచార కార్యక్రమాల నిమిత్తం ఎంత ఖర్చు చేయాలనే విషయంలో స్పష్టమైన నిబంధన లున్నాయి. ఏయే అవసరాలకు ఎంత ఖర్చు చేయా లనే విషయాలను ఈసీ స్పష్టం చేసింది. గతంలో ఎన్నికల ఖర్చును మూడు రోజులకు లేదా పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ వరకు చూపిం చే వీలు ఉండేది. ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం అభ్యర్థి తాను చేస్తున్న ఖర్చును రోజువారీగా అధికారులకు చూపించాలి. అంతేకాకుండా వివరాలను ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధానాధికారి వెబ్‌సైట్‌లో సైతం నమో దు చేయాలని నిబంధన ఉంది.

## ఏస్కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేరీర్ గైడెన్స్‌పై ఓరియెంటేషన్




- హాజరై మాట్లాడిన జిల్లా కలెక్టర్ దివాకర

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన,ఏ స్కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా పరిధిలోని 40 ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై ఒక్క రోజు ఓరియెంటేషన్ ప్రోగ్రాం జరిగింది.

మిగతా 2లో...

## రాబోయే వేసవిలో లోడ్‌కు సరిపడేలా అన్ని సత్వర చర్యలు

నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఓ అండ్ ఎం సిబ్బంది కీలక భూమిక

వినియోగదారుల సంతృప్తి ధ్యేయంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలి

విద్యుత్ భద్రతను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చు

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

మిగతా 2లో...



# అంబరాన్నంటిన అయ్యప్ప దివ్య పడిపూజ

### 19వ రోజుకు చేరిన మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ వేడుకలు మండల కాల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్త, దేవాలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన గుప్తకార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో పడిపూజ దాతలు మాలే సుజాత కనకయ్య కుమారులు సరిత రవి సుజాత రాజేష్ సంతోష్ లక్ష్మీ నరేష్ కూతురు అల్లుడు దార ప్రసిల్ సుమలత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా వేదమంత్రాల తో అయ్యప్ప స్వామి దివ్య పడిపూజను ఎంతో వైభవపేతంగా నిర్వహించారు. ఉదయ%శీ% సుప్రభాతంతో మొదలై గణపతి హెూమం ప్రత్యేక పూజలు దేవాలయంలో చేపట్టారు. దివ్య పడు పూజలో భాగంగా స్వామివారికి ఆరుబయట అష్టాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి శరణు ఘోషతో ఆలయం నలుమూలలు మారుమోగాయి. దిగ్విజయంగా 19వ రోజుకు చేరిన మహా (అన్నదాన) వితరణ కార్యక్రమం లో భాగంగా సుమారు 4000 మందికి ప్రతిరోజు అన్నదానం జరుగుతుంది. మండల కాలం ఈ దేవాలయంలో శబరిమలై అయ్యప్ప దేవాలయంలో జరిగే పూజా విధానాలు తెలంగాణలోని నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో మండల కాల పూజా విధానాలు మన దేవాలయంలో జరుగుతాయి. ప్రతి హిందువు అడుగు దేవాలయం వైపు వెళ్లేలా చూడాలి ఈ కార్యక్రమంలో, ట్రస్టు సభ్యులు నందయ్య గురుస్వామి, శ్రీరామ్ ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, బండారుపల్లి చెంచారావు, శ్రీనివాస్,వేణు,రామ్ నారాయణ, కృష్ణమూర్తి నాగిరెడ్డి, భజన బృందం, ఆలయ గురు స్వాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మహమ్మద్ అయూబ్

### - నియామకపత్రం అందచేసిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 02(ప్రజాజ్యోతి):**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షులకు గాంధీ భవన్‌లో మంగళవారం ఏఐసీసీ జాబితా ప్రకారం నియామక పత్రాలు అందజేశారు.



ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ అయూబ్ నియామకపత్రం అందుకున్నారు. తనను వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, విశ్వనాథన్, సచిన్ సావంత్, రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్‌లకు అయూబ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అలాగే పూర్వ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, ఇతర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై బాధ్యత ఉంచిన పార్టీ నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతికూలతలను అధిగమిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ అండగా ఉంటానని మహమ్మద్ అయూబ్ హామీ ఇచ్చారు. ఏఐసీసీ, పిసిసి పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. తన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన పత్రిక మరియు మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం గత పదేళ్లుగా కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని అయూబ్ అన్నారు.

# రాబోయే వేసవిలో లోడ్ కు సరిపడేలా అన్ని సత్వర చర్యలు

### నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఓ అండ్ ఎం సిబ్బంది కీలక భూమిక

### వినియోగదారుల సంతృప్తి ధ్యేయంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలి

### విద్యుత్ భద్రతను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చు

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐ.ఏ.ఎస్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** రాబోయే వేసవిలో లోడ్ కు సరిపడేలా 100 నుండి 160 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం పెంపు చేసే విధంగా చూడాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐ.ఏ.ఎస్ అన్నారు. మంగళవారం జనగాం జిల్లాలోని వడ్లకొండ 220 / 132 కెవి సబ్ స్టేషన్ ను ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి సందర్శించి అక్కడ కొత్తగా అవసరమైన ఫీడర్ల కొరకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించే సూపెరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల పురోగతిపై చర్చిస్తూ అధునాతనంగా తీర్చిదిద్దాలని, పచ్చదనం, మొక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. తదనంతరం 33/11 కెవి పెంబర్తి గేట్‌వే సబ్ స్టేషన్‌ను సందర్శించారు . ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బందితో సమావేశమై, విద్యుత్ సరఫరా నాణ్యత, ఫీల్డ్ సమస్యలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఎండీ డివిజినల్ ఇంజనీర్లతో సమీక్షిస్తూ రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం పనులు వేగంగా అయ్యేలా చూడలని అన్నారు. ఇంటర్ లింకింగ్ పనులు, కొత్త సబ్ స్టేషన్ ల నిర్మాణం పనులు త్వరగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కలెక్షన్లు100 శాతం రావాలని అన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని పెంచేది, ఫీల్డ్ స్థాయిలో వినియోగదారులతో నేరుగా ఇంటరాక్షన్ అయ్యేది ఆపరేషన్ అండ్ మెయిన్టెనెన్స్ సిబ్బందే అని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ఫీల్డ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీఎండీ అన్నారు. “ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని కాబట్టి భద్రతకు ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అని, పని ప్రారంభించే ముందు ఎల్ సి యాప్ ద్వారా అనుమతి తీసుకోవడం తప్పనిసరి” అని పేర్కొన్నారు. ఉద్యోగులకు అత్యాధునిక భద్రతా పరికరాల అందుబాటు : సంస్థ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగుల రక్షణ కోసం అవసరమైన హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ రాడ్స్, షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్లు అన్ని రకాల భద్రతా పరికరాలు అందిస్తున్నామని సీఎండీ తెలిపారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలు తగ్గుతాయని, “ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ప్రతి ఒక్కరూ భద్రతపై ఒకే దృష్టితో పనిచేస్తేనే ప్రమాదాలు పూర్తిగా తగ్గుతాయని అన్నారు. ఈ దిశగా సంస్థ ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిందని, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నాం” అని వెల్లడించారు. సిబ్బంది పనిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, మెటీరియల్ అవసరాలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనగాం సూపరింటెండింగ్ ఇంజనీర్ సిహెచ్. సంపత్ రెడ్డి, డిఈ లు లక్ష్మానారాయణ రెడ్డి, గణేష్, విజయ్ కుమార్ , సారయ్య, ఏడిఈ స్వామి రెడ్డి , ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు, ఎస్ఏఓ సుదర్శన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏ స్కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేరీర్ గైడెన్స్ పై ఓరియెంటేషన్

### - హాజరై మాట్లాడిన జిల్లా కలెక్టర్ దివాకర






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన,ఏ స్కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా పరిధిలోని 40 ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై ఒక్క రోజు ఓరియెంటేషన్ ప్రోగ్రాం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మై సెల్ఫ్ అనే ఈవెంట్ ను ప్రారంభించిన తర్వాత జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..విద్యార్థులకు కెరీర్ ఎంపికలో స్పష్టత, దిశా నిర్దేశం ఎంతో ముఖ్యం అని అన్నారు.ఈ నేపథ్యంలో మొత్తం 30 ప్రత్యేక సెషన్ల ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు.ప్రతి సెషన్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం,భవిష్యత్ లక్ష్య నిర్ధారణ,వ్యక్తిత్వ వికాసం,ఉన్నతవిద్యావకాశాలు,పోటీపరీక్షలఅవగాహన,నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించనుందని తెలిపారు. ఈ సెషన్లను ఉపాధ్యాయులు సమర్థవంతంగా సమన్వయం చేసి,ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమం నుండి గరిష్ట ప్రయోజనం పొందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకు రావడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా కీస్టోన్ పాఠశాలల ఫౌండర్ శ్రీలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ.. ములుగు వంటి మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత క్రియాశీలకమని,ఈ కార్యక్రమం ద్వారా ఒక్క విద్యార్థి ప్రయోజకుడైనా విజయం సాధించినట్లేనని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్సహించాలని తెలిపారు.అదేవిధంగా, విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్యవకాశాలు, స్కాలర్‌షిప్‌లు,ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంచి ప్రతిభ కనపరచిన 5 గురు విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసే వరకు స్కాలర్షిప్ అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు పొందే అవగాహన పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడేలా అమలు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి పాఠశాలలో సమగ్ర కెరీర్ గైడెన్స్ వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు,ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు,ఏ స్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు,వివిధపాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

## సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ కృషి చేయాలి

**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**

**నర్సంపేట డిసెంబర్ 2 నర్సంపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట ఈనెల 5న నర్సంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా, వైద్యం, రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, మరియు పలు ప్రభుత్వ రంగ సంస్థల భవనాల నిర్మాణాలను చేపట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతోఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి ఈనెల 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల ద్వారా శంకుస్థాపన పనులను ప్రారంభోత్సవం చేసుకోబోతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని అన్నారు, నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి సభను విజయవంతం చేయవలసిందిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు, అదే విధంగా నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల



గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని రాష్ట్రంలోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను మన నియోజకవర్గంలో గెలిపించుకొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా చాటే బాధ్యత ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రశాంత్ గౌడ్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద నరేష్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, దేశి సాయి పటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, మంచాల హరీష్, గద్ద నిఖిల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కల భగ్నం: నిరాశలో నెక్కొండ పౌరులు

**నెక్కొండ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా మారుతుందన్న గట్టి ఆశ భగ్నం కావడంతో నెక్కొండతో పాటు విలీన గ్రామాల ప్రజల్లో నిరాశ నెలకొంది. సర్పంచ్ నామినేషన్లే మళ్ళీ గతి కావడంతో మున్సిపాలిటీ కల కళ్లలుగానే మిగిలింది. ఈ నేపథ్యంలో, తమ ఆశలు నెరవేరనందుకు వ్యతిరేకతతో ఓటర్లు తమ నిరుత్సాహాన్ని చూపేనా, లేక అభివృద్ధి పనుల కోసం రాజకీయ సానుకూలతను చూపేనా అన్న అంశాలు ప్రస్తుత ఎన్నికల్లో కీలకంగా మారాయి. ఓటర్లు ఏ వైపు మొగ్గు చూపుతారనేది చర్చనీయాంశంగా ఉంది. **ఓటర్ల మనోగతం: అభ్యర్థులు పార్టీలు మారితే... శత్రుత్వం ఎందుకు:**నెక్కొండ మండల రాజకీయాల్లో సంవత్సరాల నుంచి ఒకే తంతు పునరావృతమవుతోంది. గ్రామస్థాయి ఎన్నికల్లో ఒక అభ్యర్థి కోసం వర్గాలు పోరాడి గెలిపించినా, ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకే విజేత అభ్యర్థి "అభివృద్ధి" పేరుతో పార్టీ మారడం




కఠిన వాస్తవం. మండలంలోని 39 గ్రామపంచాయతీల్లోని ఓటర్లు ఇప్పుడు "మనం ఎందుకు శత్రుత్వం చేసుకోవాలి? ఎవరిని గెలిపించినా చివరికి వారు పార్టీలు మారితే... మనం ఎందుకు రగడ పడాలి?" అనే సందిగ్ధంలో ఉన్నారు. ప్రతిపక్ష పార్టీల నుండి గెలిచినవారు కూడా చివరికి అభివృద్ధి పేరుతో మరో పక్షానికి చేరుతుండటంతో, ఓటర్లు శత్రుత్వానికి దూరంగా ఉండాలా, లేక తమకు పనులు జరిగే అవకాశం ఉన్న పక్షానికి మద్దతు ఇవ్వాలా అని తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అభ్యర్థులు, ఓటర్లు ఇప్పుడు శత్రుత్వం అవసరమా అని ప్రతి సెంటర్లో చర్చించుకుంటున్నారు.

# స్వాములకు 41రోజుల పాటు నిత్యాన్న ప్రసాద వితరణ

**వరంగల్ సిటీ, డిసెంబర్ 02(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగసాయిపేటలో గల ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు 41రోజుల పాటు నిత్య అన్నదాన ప్రసాద వితరణ చేస్తున్నట్లు అయ్యప్ప సేవ సమితి బాధ్యులు తెలిపారు. మంగళవారం ఆలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన కార్యాలయ, వంటశాల బాధ్యతలను (తాళాలను) ఆలయ కమిటీ సభ్యులు వేణు గురుస్వామికి అందజేశారు. ప్రతిరోజు వందమంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించబడునని, అన్నదానానికి వచ్చే అయ్యప్ప మాలధారులు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ఆలయానికి వచ్చి టోకెన్



తీసుకొని వెళ్ళగలరని తెలిపారు. తద్వారా 100కు పైగా వచ్చే స్వాములకు కూడా భిక్ష ఏర్పాటు చేసే వీలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కేడల జనార్ధన్, గురుస్వామి కొల్లూరి యోగానంద్, వలపదాసు కృష్ణ, ఆవునూరి కుమారస్వామి, జమున మరియు ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా నందిగామ సర్పంచ్ గా

**ఇస్లావత్ రమేష్ నామినేషన్**



**నల్లబెల్లి/ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువ నాయకుడు ఇస్లావత్ రమేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన ఆయన గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన, తాగునీటి సౌకర్యాలు, రహదారుల మెరుగుదల వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తానని హామీ ఇచ్చారు. నామినేషన్ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రమేష్‌కు అనుచరులు, యువత భారీగా అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల గాని సలేంద్ర నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు శ్రీధర్, గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వస్తున్న యువ నేత రమేష్‌కు స్థానిక ప్రజల్లో మంచి మద్దతు లభిస్తోందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# పోలీస్ చెక్ పోస్ట్ పరిశీలించిన సిపి

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్

**ఖానాపూర్/డిసెంబర్ 2(ప్రజా జ్యోతి)**


ఖానాపూర్ మండలం యాప చెట్టు తండా వద్ద నేషనల్ హైవే ప్రక్క



ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను మంగళవారం వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, డిసిపి అంకిత్ కుమార్, ఏసిపి పున్నం రవీందర్ తో కలిసి పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నగదు రవాణా, నిషేధిత వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సిఐ సాయి రమణ, ఎస్సై రఘుపతి లకు సూచించారు.

# నిలువెత్తు నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం

**నల్లబెల్లి/డిసెంబర్ 2( ప్రజా జ్యోతి):**నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గాంధీనగర్ గోదాములకు వెళ్లే రహదారి మూలలో ఉన్న కరెంటు



స్తంభం ప్రమాదానికి కేంద్రబిందువుగా మారింది. స్తంభానికి అల్లుకొని పెరిగిన అడవి పిచ్చి మొక్కలు తీగలను పూర్తిగా చుట్టేసేయడంతో గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయాలు నెలకొంటున్నాయి. కరెంట్ అకస్మాత్తుగా పోవడం వల్ల ఇళ్లలో గృహ పనులు అరకొరగా మిగులుతుండగా, ఆన్‌లైన్ తరగతులు, చదువులు కొనసాగాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు కూడా గంటల కొద్దీ కరెంట్ లేక కార్యకలాపాలు నిలిచిపోవడంతో నష్టపోతున్నాయి.స్తంభం ఉన్న ప్రదేశం గ్రామంలోని పిల్లలు తిరిగే ప్రాథమిక రహదారి కావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడో ఒకప్పుడు తీగలు తెగిపడి ప్రమాదం జరుగుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినా, స్పందనే లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి, లూజ్ కనెక్షన్లు, దెబ్బతిన్న తీగలను శాశ్వతంగా సరిచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# "తిమ్మాపురం ఊరి కోసం సేవ చేస్తా" ఆశీర్వదించండి

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేల్పుల రాజు యాదవ్**

**సంగెం,డిసెంబర్02(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామానికి సేవ చేయాలని సంకల్పించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వేల్పుల రాజు యాదవ్ మంగళవారం రోజున నామినేషన్ పత్రాలు సమర్పించారు.అనంతరం నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగాఆయనమాట్లాడారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ..తిమ్మాపురం ఊరి అభివృద్ధి నా లక్ష్యమనీ,ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉండి సమస్యలు విని పరిష్కరించే నాయకత్వాన్ని మీ ముందు పెడుతున్నానని అన్నారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహాయ సహకారాలతో సమిష్టగా ముందుకెల్దామని అన్నారు.ప్రజల ఆశీర్వాదం సహకారం తన విజయాన్ని అందిస్తుందని అభ్యర్థించారు.గ్రామ ప్రజల మద్దతు తమకు ఎప్పటికీ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో 8



వార్డులలో పోటీ చేసిన అభ్యర్థులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట అభివృద్ధికి అన్ని శంకుస్థాపనలే తప్ప అభివృద్ధి లేదు

**మాజీ శాసనసభ్యులు పెద్ది**

**నర్సంపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణంలో మీడియా సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ2025- 12 -5 న నర్సంపేట కు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి చూడాలి. నర్సంపేట నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనుల పైన సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో రివ్యూ చేస్తే బాగుంటుంది. నర్సంపేట నియోజవర్గ రైతులకు మొంథ తుపాన్ తో భారీగా నష్టపోయారు.సైనిక్ స్కూల్ తోపాటు ఎస్ సీ ఎస్ టీ,బీసీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేయడమైనది.నర్సంపేట నియోజక వర్గంలో అన్ని మండల గురుకుల పాఠాశాలకు నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలి మెడికల్ కాలేజీ 183 కోట్లతో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో శంకుస్థాపన చేశామునర్సంపేట నియోజకవర్గంలో 179 గ్రామాలలో బిట్ రోడ్లు నిర్మాణం చేశాం.అమీనబాద్ గ్రామంలో అభివృద్ధి చేసింది. బిఆర్ఎస్ పార్టీనే నష్ట పోయిన నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరుతున్న7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అబివృద్ధి పనులు కుంటుపడినవి నర్సంపేట నడిబొడ్డున ఉన్న 5 కోట్ల ఆడిటోరియంలో పనులు నిలిచి పోయాయినర్సంపేట అభివృద్ధి కి అన్ని శంకు స్థాపనలే.. తప్ప ప్రారంభలు లేవు ముఖ్య మంత్రి తో సన్నితం కలసి మంచి శుభం.. మీ కోసం కాదు నర్సంపేట అభివృద్ధి కోసం నిధులు పెట్టూ..15 వేల మంది రైతుల కోసం 154 రకాల పైలెట్ ప్రాజెక్ట్ పెడితే ఆది మీ ఎమ్మెల్యే కంప్లైంట్ చేసి ఆపాడు..గోదావరి జలాలతో పాకాల మాదన్నపేట రంగయ్య చెరువు నింపాను, పాకాల కాల్వల కోసం 160 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసాను,మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్ బండ్ కోసం కెసిఆర్ ప్రభుత్వం నిధులు ఇస్తే కేవలం



మట్టి పనులు మాత్రమే చేసి బిల్లులు ఎత్తుకున్నాడు విద్య విషయంలో సైనిక స్కూల్ తో పాటు అన్ని మండలాలు గురుకులాలు తెచ్చాను వాటికి సొ%శీ%త బిల్డింగ్ మంజూరి చేయాలి బిఆర్ఎస్ పార్టీదే నర్సంపేట లో మెడికల్ కాలేజీ,హాస్పటల్, తెచ్చిన చరిత్ర.గతంలోనే శంకుస్థాపన చేసిన మెడికల్ కళాశాలకు మళ్ళీ ముఖ్య మంత్రితో శంకుస్థాపనాచేయడం,అభివృద్ధిని అపహాస్యం చేయడంమే కాంగ్రెస్ వైఖరి అర్థం.. కావడం లేదు..గ్రామ పంచాయతీ అభివృద్ధి నర్సంపేట డివిజన్ 179 గ్రామ లో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడే చేసినా...నర్సంపేట డివిజన్ అభివృద్ధి కి రేవంత్ రెడ్డి మాటలు కాదు,నిధులు మంజూరు చేయాలి.రెండు సంవత్సరాలు నర్సంపేట నియోజకవర్గం లో అభివృద్ధి లేదు మీకు,మీ ఎమ్మెలే కు మాటలు కలసినవి అని చెప్పుకోవడం కోసంమే ఈ పోగ్రాం..తప్ప ఏం లేదు మహిళలకు నెలకు 2500 చొప్పున 24 నెలలకు చొప్పున 60 వేల రూపాయలు బాకీ ఉన్నారు.వార్డు మెంబర్,సర్పంచ్ ఓట్ల కోసమే తప్ప... ఏం లేదు..ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ , మాజీ ఎంపీపీ, బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కట్రియాల్లో కాంగ్రెస్ గాలి బీఆర్ఎస్ నుండి 10 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**వర్ధన్నపేట డిసెంబర్ 2, ప్రజా జ్యోతి:** వర్ధన్నపేట మండలంకట్రియాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం రోజురోజుకు పెరుగుతోంది. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సహా మొత్తం 10 కుటుంబాల 50 మంది ఓటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అక్బర్, జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి ఈ కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు.చేరిన కుటుంబాల వివరాలు:ఇరుకు శ్రీధర్,ఇరుకు యాకయ్య,తుమ్మల రాజు,ముత్యాల కుమారస్వామి,తుమ్మల రమేశ్,ముత్యాల అశోక్,తుమ్మల నాగేంద్ర బాబు,ఇరుకు భాస్కర్,తుమ్మల సంతోష్,ముత్యాల సంజీవ / పోషెలెయ్య కుటుంబాలు.ఈ



సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేలా చూస్తామని పేర్కొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేషం ను పరామర్శించిన

**రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్**

**నర్సంపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేశం మాతృమూర్తి ఆకారపు లక్ష్మి నర్సమ్మ ఇటీవల పరమపదించగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ దివంగత లక్ష్మీనరసమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



అనంతరం మల్లేశం తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమ్మగారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడు ఆ కుటుంబానికి బాధను భరించగల ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆకారపు లక్ష్మి నర్సమ్మ చేసిన సేవలు, మానవ విలువలు, కుటుంబంపై చూపిన మార్గదర్శకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి పోతాయని లక్ష్మి నర్సమ్మ కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు, బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా,,సంఘాని మల్లేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బీమగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్ , షైన్ కుమార్ యాదవ్, జిల్లా బీసీ యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు ఓర్సు సాంబయ్య, లక్కర్స్ రమేష్, చిలువేరు కొమ్మాలు, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ నాయకులు పంజాల రాజు, దుగ్గొండి మండల నాయకులు నన్నే రాజు, కొలిపాక సుధాకర్, దండు రాంబాబు తదితరులు

# జిపిఓ మండల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గా బోయిన రాజయ్య,పెండ్లి రేణుక

**పాలకుర్తి డిసెంబర్ 02/ ప్రజా జ్యోతి /** మండలం లోని తహసిల్దార్





సరస్వతి ఆధ్వ ర్యంలో గ్రామ పాలన అధికారు ల సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగినది. అధ్యక్షులు గా బోయిని రాజయ్య మల్లంపల్లి, ఉపాధ్యక్షులుగా తాటికాయల రాజ్యయ్య వల్మిడి,ప్రధాన కార్యదర్శిగా పెండ్లి రేణుక పాలకుర్తి,కోశాధికారి గా ముప్పిడి కర్ణాకర్ మంచూ పులను ఎన్నుకోవడం జరిగి నది. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామా లలో ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ విష యంలో ప్రజలకు సహకరిస్తా మని తెలిపారు. ఈ కార్య క్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు టి శ్రావణి, ఎం ముదేశ్, ఎం రాజు, పి జ్యోతి, జి రాము, ఎస్ సువర్ణ, ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.ద

# అల్లే దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి డిసెంబర్ 2:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా



గోరి కొత్తపల్లి మండలంలోని చేన్నాపూర్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుకలు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లే దేవేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పల్లెబోయిన బిక్షపతి, మాజీ సర్పంచ్. తౌటి. కుమార్ స్వామి. భూపాలపల్లి శాసనసభ్యులు గారి సమక్షంలో చేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సాయిని విజయ ముత్యం గ్రామ కమిటీ అధ్యక్షులు పల్లె దేవేందర్ సమక్షంలో చేరినారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఏటూర్ నాగారం డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంపల శివకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మానసపల్లి 12 వార్డు లో ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వం ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు. చేసిన అభివృద్ధి వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏటూర్ నాగారం సర్పంచ్ అభ్యర్థి గద్ద శ్రీలత. దేవేందర్ .12వ వార్డు సభ్యురాలు బంగారి హరిత. ప్రశాంత్ ని బారి మెజార్టీ తో గెలిపించాలిని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఇంటి ప్రచారం చేయడం జరిగింది. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ. ప్రజా ప్రభుత్వం ను ఆశీర్వాదించి. ప్రచారం లో వెన్నంటే ఉన్నారు.ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంపల శివకుమార్.పడిదలహనుమంతు.పాగానాగరాజు.రాములు.నెగర



కంటి రాజా బాబు.పడిదల రమేష్. నేగరకంటి ముతేష్. ప్రశాంత్. వెంకన్న. ఎంపెల్లి లక్ష్మీ. పడిదల జ్యోతి.సమ్మక్క . నాగమణి. మౌనిక. నాగలక్ష్మి.తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** ఎన్నికలు సజావుగానిర్వహించేందుకు మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జనగామ మండలం వడ్లకొండ, నర్మెట్ట మండలం నర్మెట్ట, మచ్చాడు, తరిగొప్పుల మండలం పోతారాం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రెండవ విడత నామినేషన్ ప్రక్రియను అలాగే హెల్ప్ డెస్క్ లో అధికారుల పనితీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులను నిర్వహిస్తున్న అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాల పరిశీలనలో భాగంగా ఏయే పత్రాలను పరిశీలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పత్రాల పరిశీలన వేగవంతంగా జరగాలని, హెల్ప్ డెస్క్ లో తగు సిబ్బందిని పెట్టుకొని నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఉండే సందేహాలను నివృత్తి చేసి నామినేషన్ దాఖలు చేసేందుకు వారికి సహకరించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను



పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరింత సమర్థవంతంగా నామినేషన్ ప్రక్రియను నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్ లను కూడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్తగా అన్ని సరిగ్గా చెక్ చేసుకోవాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్లు ఎంపీడీవోలు, పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02,(ప్రజా జ్యోతి):** గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఏఐసీసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ డీసీసీ పదవి లక్షల్లో ఒకరికి వచ్చే అరుదైన అవకాశం అని, ఇది తల్లిలాంటి పీఠమని, అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా, కార్యకర్తలతో సమన్వయం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నెలకు ఒకసారి జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని కొత్త అధ్యక్షులకు సూచించారు. సోషల్ మీడియా వారియర్లను కాపాడుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మరో పద్దెళ్లు అధికారంలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో టీపీసీసీ నాయకులు, కొత్తగా నియామకమైన డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన

**కంది కృష్ణ చైతన్య రెడ్డి**

**చెన్నారావుపేట డిసెంబర్2( ప్రజా జ్యోతి):** చెన్నారావు పేట కాలనీకి చెందిన మీస నర్సయ్య గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, లా తో కలిసి నేడు వారి స్వగృహానికి చేరుకొని నర్సయ్య మృతదేహానికి పూల మాల వేసి తక్షణ సాయంగ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం చైతన్య రెడ్డి 5000 రూపాయలు స్థానిక నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జి జున్నుతుల మహేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుస్మా నరేందర్, మండల కార్యదర్శి సాధు నర్సింగరావు,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, నాయకులు పసునూరి యాకోబు, పంచిర్ల రాజేందర్, సింగిరెడ్డి అనిల్, సాధు రాజు,ఆకులపల్లి సుదర్శన్,పులిచెరు కనకరాజ్,గజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.



# నందిగామ బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బీఆర్ఎస్‌లో చేరిక



**నల్లబెల్లి/ డిసెంబర్ 2( ప్రజా జ్యోతి):** స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం నందిగామ గ్రామ బీజేపీ అధ్యక్షుడు, మాజీ వార్డు సభ్యుడు కిస్టోజు రవి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ అభివృద్ధి పథకాలు ఆకట్టుకోవడంతో తాను బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు.చేరిక కార్యక్రమంలో చెట్టుపెల్లి మురళీధర్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, చెట్టుపెల్లి దామోదర్, గుగులోతు రఘు, తౌట్ రెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ శాఖ ఎన్నిక

**శాయంపేట డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :** మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు ఆలేటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సదా శివ రెడ్డి, ఆలేటి రాకేష్, కొత్తగట్టు సాయి, పెంబర్తి వినయ్, అఖిల్, సునీల్ వీరంతా మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.



# అమ్మవార్ల గద్దెల వద్ద రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి

**- రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొర పాట్లు జరగకుండా చూడాలని,మేడారంరహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివాసీ సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని , రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్స్ రెలింగ్ పనులను మేడారం స్తూపం వద్ద సర్కిల్ సుందరీకరణ పనులను, పరిశీలించి జాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తు వనదేవతల సందర్శనార్థం మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన గడువు లోపు అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ,ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులు ఇబ్బంది పడకూడదు

**- ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు- రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి**

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మహాజాతర కోసం వచ్చే భక్తులు ముందుగా జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించుకుంటారని,ఆ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను,ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ అన్నారు. నూతన రహదారుల ఏర్పాట్ల విషయమై,రోడ్డు విస్తరణ పనుల విషయమై సంబంధిత అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని,వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి



రవీందర్,ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్, ములుగు సిఐ సురేష్,ఎస్సై ములుగు వెంకటేశ్వరరావు ఉన్నారు.

# బజ్జుతండ సర్పంచ్ రేసులో జాటోత్ రవియువతలో నూతన ఉత్తేజం




**నల్లబెల్లి/ డిసెంబర్ 2( ప్రజా జ్యోతి ):**
నల్లబెల్లి మండలం బజ్జుతండ గ్రామంలోని ప్రతిభావంతుడైన చదువుకున్న యువకుడు జాటోత్ రవి (ఎంటెక్ ఎంబీఏ ) సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం కాసేపట్లో కదిలిపోయింది. ఉన్నత విద్యను సాధించిన రవి గ్రామాభివృద్ధి సంకల్పంతో ప్రజా సేవ రంగంలోకి అడుగుపెట్టడం యువతకు ఆదర్శంగా నిలిచింది.గ్రామానికి సేవ చేయాలన్న తపనతో ముందుకొచ్చిన రవిని గ్రామస్థులు హర్షంతో ఆహ్వానించారు. పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో వేగం, సాంకేతికత వినియోగం ఇవే తన ప్రధాన లక్ష్యాలని రవి ప్రకటించటం యువతలో ఉత్తేజం కలిగించింది. గ్రామ పెద్దలు కూడా యువ నాయకత్వం వల్ల బజ్జుతండ కొత్త దిశగా సాగుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.నామినేషన్ సమయంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత రవికి ఏకగ్రీవ మద్దతు తెలిపారు. గ్రామంలో సోషియల్ వెల్ఫేర్, విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు రవి స్పష్టం చేశారు.మార్పు కోసం మేము సిద్ధం. రవిలో ఆ మార్పు కనిపిస్తోంది అంటూ ప్రజలు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రవి నామినేషన్‌తో బజ్జుతండలో ఎన్నికల రసరమ్యం మరింత రసవత్తరంగా మారింది.

# సమన్వయంతో పనిచేస్తే విజయవంతం అవుతాం

**- ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశం**

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం మహా జాతరలో సమన్వయంతో పనిచేస్తే సమిష్టిగా విజయ వంతం అవుతుందని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు. ఆర్టీసీ సంస్థ అధికారులతో మంగళవారం ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో అధికారులతో చర్చిస్తూ మహా జాతర సందర్భంగా భక్తులను మేడారంకు తీసుకువచ్చే బృహత్కర బాధ్యత ఆర్టీసీ వ్యవస్థపై ఉందని,ట్రాఫిక్ నియంత్రణ,భక్తుల రక్షణ వంటి గురుతర బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉందని, అందువలన భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలిగించకుండా ఈ రెండు వ్యవస్థలు కలిసి పని చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను కోరారు. జాతర సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకుగాను,ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఆర్టీసీ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఆర్టీసీ బస్సులు బ్రేక్ డౌన్ అయిన సమయంలో వాహనాలను వీలైనంత త్వరగా రహదారుల నుండి తొలగించేందుకుగాను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.ఈ సమావేశంలో డిఎం రవి చంద్ర,ఆర్ఎంఓ సురేష్, ములుగు డిఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్,ఆర్ఐ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధారం సర్పంచ్ ఏకగ్రీవం

**సర్పంచ్ గా విడిదినేని శ్రీలత అశోక్**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 2:** గణపురం మండలంలోని బుద్ధారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా విడిదినేని శ్రీలత అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగ్రామం బుద్ధారంలో సర్పంచ్ ,12 వార్డులు ఉన్నాయి వీటిలో సర్పంచ్ స్థానానికి గ్రామానికి చెందిన కొమురాజు అమృత భద్రయ్య, విడిదినేని శ్రీలత అశోక్ లు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు.మంగళవారం కొమురాజు అమృత భద్రయ్య నామినేషన్ ఉపసంహరించడంతో ఒకే ఒక అభ్యర్థి



విడిదినేని శ్రీలత ఏకగ్రీవం అయ్యారు.గ్రామంలో మొత్తం 12 వార్డులు ఉండగా 9 వార్డుల్లో ఒకే ఒక నామినేషన్ ఉండటంతో 9 వార్డుల్లో ఏకగ్రీవం అయ్యాయి.మిగతా మూడు వార్డుల కూడా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గ్రామానికి చెందిన గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయడంతో ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు సహకరించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే జి ఎస్ఆర్ సహకారంతో విడిదినేని శ్రీలత భర్త అశోక్ 2006 నుండి 5 సంవత్సరాల పాటు సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి అనంతరం గ్రామం నుండి ఎంపీటీసీగా గెలుపొంది గత మండల పరిషత్ పాలకవర్గంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ గా ప్రజలకు సేవలు అందించారు.ఈ సందర్భంగా విడిదినేని శ్రీలత అశోక్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్,ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి కి సహకరించిన ప్రజలందరికీ, పార్టీ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే జీఎస్ఆర్ సహకారంతో అందర్నీ కలుపుకొని పోతూ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణానికి ఏర్పాట్లు

### ఆలయాన్ని పరిశీలించిన స్థపతులు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్2 .:**
గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు కట్టపై ఉన్న శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆలయాన్ని స్థపతి శిల్పి వెంకటేష్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ రూ. కోటితో ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణముగా ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు,జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి



శ్రీనివాస్ రేగురి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడి గా నియామకపత్రం అందుకున్న బట్టు కర్ణాకర్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 2.**
మంగళవారం రోజున హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షలు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి ముఖ్య అతిధులుగా సీఎం రేవంత్ రెడ్డి ,మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ , హాజరై కొత్తగా నియమితులైన జయశంకర్ భూపాలపల్లి డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ కు అధికారికంగా నియామకపత్రాన్ని అంధజేశారు. ఈ సందర్భంగా బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొంటూ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటాను అని నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు



ధన్యవాదాలు తెలిజేశారు. ఈ సమావేశం లో పీసీసీ జనరల్ సెక్రేటర్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

## గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపక కార్యక్రమం అమలు కి జిల్లా ఎంపిక

### గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెంపు మహిళలు, యువత, రైతులకు లబ్ది

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి ) :**
వలసలను నిరోధించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ శ్రేయస్సు స్థితిస్థాపకత కార్యక్రమానికి జనగాం జిల్లా ఎంపిక అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం తెలిపారు. గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచి మహిళలను, యువత ను, రైతులని మరింత సంపన్నంగా స్థితిస్థాపకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్ లో ప్రకటించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎంపిక అయిన నేపథ్యంలో మంగళవారం రూరల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రటరీ కి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్థితిగతులను వివరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ శ్రామిక శక్తికి కొత్త నైపుణ్యాలను అందించడం, ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యవసాయం, ఇతర గ్రామీణ సంస్థలను మెరుగుపరచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం తదితర అంశాలకు సంబందించిన



కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో మున్ముందు కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాలకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పనుల కోసం వేరే ప్రాంతాలకు వలసలు అవసరం లేకుండా గ్రామాల్లో తగినంత అవకాశాలను సృష్టించే ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలు రైతులు,యువత, భూమిలేని కుటుంబాలు లబ్ది పొందనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్ లీకేజ్ నీటికి తాత్కాలిక పరిష్కారం చూపి న ఎమ్మార్వో

**చెన్నారావుపేట డిసెంబర్2( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా తాగునీటి పైపు లీకేజీ కారణంగా ఏర్పడిన బురదమయం సమస్యపై సోమవారం ప్రజా జ్యోతి దినపత్రికలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో దీనిపై స్థానిక ఎమ్మార్వో (తహశీల్దార్) స్పందించి తాత్కాలిక చర్యలు చేపట్టారు.లీకేజీ అవుతున్న వాటర్ పైపు గురించి సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోయినా.? ఎమ్మార్వో కార్యాలయం ముందు బురద పేరుకుపోకుండా ఉండేందుకు వెంటనే చర్యలు తీసుకున్నారు. అటెండర్ల సహాయంతో లీకవుతున్న నీటిని కార్యాలయం ముందు నిలవకుండా చిన్నపాటి కాలువలా తవ్వి పక్కనే ఉన్న ప్రధాన కాలువలోకి మళ్లించేలా



చేశారు. దీనివల్ల కార్యాలయం ముందు బురదమయం కాకుండా తాత్కాలిక ఉపశమనం లభించింది.అయితే ఎమ్మార్వో తక్షణమే స్పందించి తాత్కాలిక పరిష్కారం చూపించినప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కొరవడింది. నీటి పైపు మరమ్మత్తులు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్వో స్పందించారు.కానీ మరమ్మత్తులు ఎప్పుడు చేస్తారు? అని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. శాశ్వత మరమ్మత్తులు చేయించి నీటి వృథాను అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## నేటి నుండి మూడో విడత నామినేషన్ల ప్రక్రియ

### 30 గ్రామాల సర్పంచులు, 258 వార్డు స్థానాలకు నామినేషన్లు

### చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్

**చెన్నారావుపేట డిసెంబర్ 2(ప్రజా జ్యోతి):**
గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లను నేడు బుధవారం నుండి 5వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 30 గ్రామాలలో రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మూడో విడత సర్పంచ్ ఎన్నికలు డిసెంబర్ 17న నిర్వహించనున్నట్లు తెలిపారు. 30 గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, 258 వార్డుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికలలో అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడానికి 10 క్లస్టర్ గ్రామాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నారావుపేటలో చెన్నారావుపేట, జోజిపేట నారాయణ తండా, అక్కల్ చెడ గ్రామాలు, ఖాదర్ పేటలో ఖాదర్ పేట, తిమ్మరాయిని పహాడ్, గొల్లపల్లె గ్రామాలు, అమీనాబాద్ లో అమీనాబాద్, పత్తి నాయక్ తండ, సూర్యాపేట తండా, గొల్లభామ తండా గ్రామాలు, జల్లిలో జల్లి, శంకరం తండా, బాపునగర్ గ్రామాలు, లింగగిరిలో లింగగిరి, తోపనగడ్డ తండా, కందిగడ్డ తండా గ్రామాలు, భోజేరువులో బోజేరువు, పుల్లయ్యబోడు తండా గ్రామాలు, పాపయ్య పేటలో పాపయ్యపేట, అమృతండా, ధర్మ తండా గ్రామాలు, ఉప్పరపల్లిలో ఉప్పరపల్లి, జీడిగడ్డ తండా గ్రామాలు, కోనాపురంలో కోనాపురం, కాల్ నాయక్ తండ, లింగాపురం గ్రామాలు, ఎల్లయ్యగూడెంలో ఎల్లయ్యగూడెం, బోడ మాణిక్యం తండా, చెరువుకొమ్ము తండా, 16 చింతల తండా గ్రామాల అభ్యర్థులు నామినేషన్లను వేయాలన్నారు. నేడు బుధవారం నుండి 5వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించడం జరుగుతు?

## నగరంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### సర్పంచ్ అభ్యర్థి ఆవుల పోచమ్మ రవి



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 2:** గణపురం మండలం నగరంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నగరంపల్లి సర్పంచ్ అభ్యర్థిని ఆవుల పోచమ్మ రవి అన్నారు. గ్రామంలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాలనీలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తామని నగరంపల్లికి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని పోచమ్మ రవి అన్నారు. సర్పంచిగా అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవ చేస్తామని హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి సిరికొండ పరామర్శ

**శాయంపేట డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :**
మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఏదుల జనార్ధన్ అనారోగ్యంతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదన్ చారి మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగడ సానుభూతి తెలియజేశారు. వారి వెంట నాయకులు మార్క సుదర్శన్, ఏదుల ఆగయ్య, బుస కొమురయ్య, లక్కం రాజు, కొండ సత్యం, మల్లయ్య, గుర్రం రవీందర్,పొడి శెట్టి గణేష్, సారయ్య, శంకర్, జోగి రెడ్డి, విజయ్,వీర ప్రతాప్, బూర విజయ్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు



# కుల బహిష్కరణ చట్టపరమైన నేరం, ఎస్సై జక్కుల పరమేశ్వర్



**శాయంపేట డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :** కుల బహిష్కరణ అనేది చట్టపరమైన నేరమని స్థానిక ఎస్సై జక్కుల పరమేశ్వర్ అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా ఎస్సీ రిజర్వేషన్ స్థానం రావడం జరిగింది. దీంతో సోమవారం ఎస్సీ కులస్తులు అంత ఏకమై ఏ పార్టీ మద్దతు తీసుకోకుండా స్వాతంత్ర అభ్యర్థి గానే పోటీ చేయాలని లేదంటే కుల బహిష్కరణ జరుగుతుందని తీర్మానం చేసుకున్నట్టు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై పరమేశ్వర్ మంగళవారం తన సిబ్బందితో ప్రగతి సింగారం గ్రామానికి వెళ్లి ఎస్సి కులస్తులతో మాట్లాడి బహిష్కరణ అనేది చట్టపరమైన నేరమని ఎవరు కూడా ఇలాంటి పదాలను వాడవద్దని వారికి తెలిసేలా కౌన్సిలింగ్ ఇచ్చి ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు కాకుండా ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని వారికి తెలియజేశారు. దీంతో ఎస్సీ కులస్తులు మా యొక్క తప్పును సరి చేసుకుంటామని ఎస్ఐ కి తెలిపారు.

# ర్యాలీలు, మైక్‌సిస్టమ్ కోసం అనుమతులు తప్పనిసరి

**- శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలి**

**- డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ నేరం -అభ్యర్థులకు పలు సూచనలు చేసిన ఎస్ఐ: బి. వంశీ కృష్ణ**



**గంగాధర డిసెంబర్ 02:(ప్రజా జ్యోతి):** స్వేచ్ఛాగా,నిష్పక్షపాతంగా,శాంతియుతంగా గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి పౌరుడి సహకారం అవసరం అని మంగళవారం గంగాధర మండల ఎస్ఐ బి.వంశీ కృష్ణ అన్నారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని మరియు శాంతిని కాపాడటం అందరి బాధ్యత అన్నారు. అనంతరం మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. రాజకీయ కారణాలతో వాగ్వాదాలు, గొడవలు, గుంపుల మధ్య ఘర్షణలు చేయ్యరదన్నారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు డబ్బు, మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అన్నారు. ఇలాంటి చర్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తప్పుడు వార్తలను లేదా పుకార్లను సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు లేదా సమావేశాల ద్వారా పంచవద్దన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించలన్నారు.అనుమానాస్పదంగా కనిపించే అక్రమ కార్యకలాపాలు, బెదిరింపులు, అక్రమ రవాణా, బహుమతుల పంపిణీ వంటివి గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగేశాంతియుత ఎన్నికలు జరిగేలా ప్రతి అభ్యర్థి బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించే ముందు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి నియమావళి ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**-అభ్యర్థులకు ఎస్ఐ వంశీకృష్ణ ముఖ్య సూచనలు:** అభ్యర్థులు ఎన్నికల ప్రచారం శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించాలన్నారు.ప్రత్యర్థి అభ్యర్థులపై అసభ్యకర వ్యాఖ్యలు, ప్రేరేపించే ప్రసంగాలు,ద్వేషపూరితప్రచారం చేయ రాదన్నారు.ఓటర్లను డబ్బు, బహుమతులు, మద్యం ద్వారా ప్రభావితం చేయడం చట్ట విరుద్ధంబీ దోషులపై కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు.మోటార్ సైకిల్ ర్యాలీలు, పెద్ద సంఖ్యలో వాహనాల ఉపయోగం కేవలం అనుమతి ఉన్నప్పుడే చేయాలని సూచించారు.రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి ప్రచారం చేయరాదన్నారు.పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ అధిక శబ్దంతో ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటాం అన్నారు.

**ర్యాలీలు, బహిరంగ సభల కోసం అనుమతి తప్పనిసరి** :ఎన్నికల ప్రచార ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ప్రచారవాహనాల ప్రయాణానికి తహశీల్దార్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని అధికారులు తెలిపారు. రూట్ మ్యాప్, సమయాలు, పాల్గొనబోయే వారిని స్పష్టంగా పేర్కొంటూ అభ్యర్థులు దరఖాస్తు చేయాలని సూచించారు.**మైక్‌సిస్టమ్ కోసం అనుమతులు తప్పనిసరి** :గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా అభ్యర్థులు మైక్ సిస్టమ్ వాడకం కోసం కరీంనగర్ ఏసిపి వద్ద పర్మిషన్ తప్పనిసరి అన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అన్ననే హతమార్చాడు

**- పక్కా ప్లాట్ తో అన్నకు ఇన్సూరెన్స్ - అన్నను హతమార్చి ప్రమాదకంగా చిత్రీకరణు**

**- రామడుగు మండలంలో దారుణ ఘటన**




**రామడుగు,నవంబర్02(ప్రజా జ్యోతి) :** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఏకంగా అన్ననే హతమార్చిన దారుణ ఘటన రామడుగు మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేష్ వ్యాపారంలో, షేర్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసి నష్టపోయాడు.దాదాపు 1.5 కోట్లు అప్పులు కాగా ఎలాగైనా అప్పులు తీర్చాలని ఉద్దేశంతో తన అన్న అయినా మామిడి వెంకటేష్ కు ప్లానింగ్ ప్రకారం పలు ఇన్సూరెన్స్ కంపెనీలలో 4.14 కోట్ల వరకు బీమా చేయించాడు. తదుపరి తన మిత్రులైన నముండ్ల రాకేష్, మునిగాల ప్రదీప్ ల సహాయం తీసుకుని టిప్పర్ కు బ్రేక్ డౌన్ అయ్యిందని నటించి వెంకటేష్ కు ఫోన్ చేశాడు.వెంకటేష్ టిప్పర్ వద్దకు చేరుకున్నాక టిప్పర్ స్టార్ట్ చేసి వెంకటేష్ ను ను టిప్పర్ కింద జాకి తిప్పమని చెప్పి నరేష్ టిప్పర్ నడిపి జాకీ తిప్పుతున్న అన్న వెంకటేష్ పైకి ఎక్కించడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఇట్టి హత్యను ప్రమాదంగా చిత్రీకరించాడు.అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కరీంనగర్ సిపి గౌస్ అలాం తెలిపారు.

## డిసిసి అధ్యక్ష నియామక పత్రాన్ని అందుకున్న ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02,(ప్రజా జ్యోతి):** గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు హనుమకొండ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులుగా నియామకమైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,జనగాండీసీసీఅధ్యక్షులు లకావత్ ధనవంతి, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భూక్య ఉమలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట, డిసెంబర్02( ప్రజాజ్యోతి ):** ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.. ఆబాది జమ్మికుంట కి చెందిన బోల్ల శంకర్ మద్యం అమ్ముతున్నాడని విశ్వసనీయమైన సమాచారం మేరకు మంగళవారం పోలీస్ సిబ్బందితో ఇంటివద్ద రైడింగ్ చేయగా 5790రూ. మద్యంతో పట్టుబడినట్లు తెలిపారు. చట్టవ్యతిరేకంగా ఎవరైనా అక్రమ మద్యం అమ్మిన,రవాణా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

## ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష

**నేటి నుండి 3వ విడత నామినేషన్లు స్వీకరణ**

**జమ్మికుంట, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట, వీణవంక మండల కేంద్రాలలో మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.వీణవంక ఇల్లందకుంట మండలాలకు చెందిన వివిధ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేవారు ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు తమ నామినేషన్ పత్రాలను నామినేషన్ దాఖలు చేసే క్లస్టర్ పరిధిలో గల గ్రామపంచాయతీ లో అందజేయవలసి ఉంటుంది. ప్రతి క్లస్టర్లో రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు మండల ఎంపీడీవోలు రాజేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా ఐదు క్లస్టర్లుగా విభజించి వివిధ గ్రామాల నుండి నామినేషన్లు వేసేందుకు సిద్ధం చేశారు. దీనిలో భాగంగా ఇల్లందకుంట క్లస్టర్ లో ఇల్లందకుంట శ్రీరాములపల్లి కనగర్తి, సిరిసేడు కాస్టర్ లో సిరిసేడు, పాతర్లపల్లి, బోగంపాడు ,మర్రివానిపల్లి, మల్యాల కస్టర్ లో మల్యాల, లక్ష్మాజిపల్లి ,వాగోడు రామన్నపల్లి, టేకుర్తి క్లస్టర్ పరిధిలో టేకుర్తి ,సీతంపేట, గడ్డివానిపల్లి ,చిన్న కొమిటిపల్లి, రాచపల్లి క్లస్టర్ లో రాచపల్లి ,మల్లన్న పల్లి, బూజునూరు, వంతడుపుల గ్రామాలకు నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుందని తహశీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం చెట్ల నరికివేతపట్టించుకోని అధికారులు

**కోనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లను పెంచి వాటిని సంరక్షించాలని కోట్లు ఖర్చు చేస్తుంటే కొందరు చెట్టును నరికి వేస్తూ పర్యావరణాన్ని పాడు చేస్తున్నారు. కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి ప్రధాన రహదారి వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా గతంలో రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటగా అవి ఏపుగా పెరిగి వృక్షాలయ్యాయి.ఏపుగా పెరిగిన చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేసి 10 రోజులు గడుస్తున్న పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం..చిన్న కొమ్మను నరికితేనే జరిమానాలు విధించిన అధికారులు ఏకంగా పదుల సంఖ్యలో చెట్లను నరికిన పట్టించుకోక పోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.